శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## 204 రేషన్ బియ్యం బస్తాలు పట్టివేత



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణం పాతవూరు వెంగాయగారిపాళెం వద్ద వున్న వెంకట శేషాద్రి రైస్ మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యం వున్నట్లు సమాచారంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సహాయ అధికారి అంకయ్యలు తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఏమి దొరకకపోవడంతో వారు వెనుదిరిగారు. కొంత సమయం తర్వాత మరలా మిల్లు వద్దకు వచ్చే సరికి అక్కడ 204 రేషన్ బియ్యం బస్తాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సమాచారాన్ని కావలి సిఎస్‌డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డికి తెలియజేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేశారు. రైస్ మిల్లు యజమానిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక సిఎస్ డిటిలకు సమాచారం ఇవ్వకుండా రెండో సారి జిల్లా అధికారులు తనిఖీలు చేయడం విశేషం. ఇది రెవెన్యూ శాఖలో చర్చనీయాంశమైంది.

## మండలంలో 8కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు



**మర్రిపాడు, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాదిహామీ ప్రజావేదికను నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన అడిషనల్ పిడి సుజాత మాట్లాడుతూ మర్రిపాడు మండలంలో 2022-23సంవత్సరానికి సంబంధించి 15వ విడత సామాజిక వేదికతనిఖీలు నిర్వహించామన్నారు. పంచాయతీల వారీగా ఎస్ఆర్‌పిలు, డిఆర్‌పిలు గ్రామాల్లో మూడు రోజుల పాటు క్షేత్ర పర్యటన జరిపి గ్రామాల్లో గ్రామసభను నిర్వహించారన్నారు. మండలంలో ఉపాదిహామీకింద 290పనులకు గాను 6కోట్ల 54వేల 674రూపాయలను కూలీలకు గానువేతనాలు చెల్లించారన్నారు. మెటీరియల్ కింద 9లక్షల 87వేల 468రూపాయలు చెల్లించామన్నారు. పంచాయతీరాజ్ శాఖ తరపున 72పనులకు 498రూపాయలు కూలీలకు మెటీరియల్‌కు 1కోటి 99లక్షలా 58వేలా 441రూపాయలు చెల్లించామన్నారు. సర్వశిక్ష అభియాన్‌కింద 3పనులకు 241రూపాయి ఉపాదికూలీలకు, 4లక్షలా 91వెయ్యి683రూపాయలు మెటీరియల్ కింద చెల్లించామన్నారు. మొత్తంగా మండలంలో 365పనులకు 6కోట్ల55వేల 413రూపాయలను కూలీలకు చెల్లించామన్నారు. మెటీరియల్ కింద 2కోట్ల 14లక్షలా 37వేలా 592రూపాయలను చెల్లించామన్నారు. 8కోట్ల రూపాయల పనులకు గాను గ్రామాల్లో నేమ్‌బోర్డ్స్, చిన్న చిన్న తప్పిదాలు జరిగి ఉండడాన్ని తనిఖీ బృందం గుర్తించిన 15వేల 622రూపాయలను వివిధ పంచాయతీల నుంచి అందుకు బాధ్యులైన ఉపాదిహామీ సిబ్బంది నుంచి నిధులు రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎపిడి శంకర్‌నారాయణ, క్వాలిటీ కంట్రోల్ ఇఇ వేణుగోపాల్, డివిఒ సురేష్‌బాబు, అంబుట్స్‌మెన్ వెంకటరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్, స్థానిక ఎపిఒ సునీల్‌కుమార్, ఎస్ఆర్‌పి గోవర్ధన్, డిఆర్‌పిలు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు తప్పక పాటించాలి




**ముత్తుకూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఉద్యోగులు, కార్మికులు, తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఒఓ సంజయ్ కొత్త పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పోర్టులో లైఫ్ సేవింగ్ సేఫ్టీ రూల్స్ అనే కార్యక్రమంలో భాగంగా భద్రతా నియమాల అవగాహన ర్యాలీని సిఒఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాన్ని రక్షించే భద్రత నియమాలపై ప్రతి ఒక్కరికి అవగబూహన ఉండాలని ఆయన తెలిపారు. నా భద్రత నా సొంతం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. సేఫ్టీ హెడ్ రామకృష్ణ, సెక్యూరిటీ డిజిఎం మనోహర్‌బాబు, మనీష్‌దావే, హెచ్‌ఆర్‌డీజీఎం శ్రీనివాస్, అడ్మిన్ ఏజీఎం గంగా సతీష్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, నిశాంత్, ఎస్కే అక్బర్, వివిధ విభాగాల హెచ్వోడీలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**ముత్తుకూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త** ఆదానికృష్ణపట్నం పోర్టు ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ముత్తుకూరు ఉన్నత పాఠశాల చెందిన 22మంది కృష్ణపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన 20మంది ఉపాధ్యాయులను ఆదాని పోర్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగాడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అలాగే ఆదాని వరల్డ్ స్కూల్, ఆదాని విద్యామందిర్‌లో ఉపాధ్యాయు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరియాల సత్యనారాయణ, రాజేష్ రంజన్, రమేష్‌బాబు, భాను ప్రకాష్, గంగా సతీష్, శ్రీనివాస్, డాక్టర్ రమేష్‌బాబు, అరుణ్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా మార్పులు, చేర్పుల రికార్డులు జాగ్రత్తగా భద్రపరచాలి



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** ఓటర్ల జాబితా మార్పులు, చేర్పుల రికార్డులు జాగ్రత్తగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించిన విషయమై క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ మంగళవారం కావలిలోని ముసునూరు హరిజనపేట, అరుంధీయపేట, కావలి మెయిన్ రోడ్డు, టీచర్ల కాలనీలలో తనిఖీ చేశారు. ఓటర్ల కుటుంబ సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. చనిపోయిన, రెండు ఓట్లు నమోదైన వారి ఓటు తొలగింపు, వేరే ప్రాంతాలకు నివాసం మార్చుకున్న వారి ఓటు తొలగించడంపై వాస్తవ పరిస్థితిని కలెక్టర్ వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. చనిపోయారా, ఇక్కడ లేకుండా వేరే ప్రాంతాలకు నివాసం మార్చుకున్నారా అని కుటుంబ సభ్యులను, పరిసర ప్రాంతాల వారిని ఆరా తీశారు. ఓటు తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసారా లేదా అని విచారించారు. మాకు తెలియజేసి మరణించిన వారి ఓటు తొలగించారని కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడారు. 2022 సంవత్సరం జనవరి 6వ తేది నుండి ఈ ఏడాది జులై 7వ తేది వరకు ఓటరు జాబితా నుండి ఓటు తొలగించిన వారి విషయమై 8 నియోజకవర్గాలలో ర్యాండంగా తనిఖీ చేశామన్నారు. తొలగింపు ప్రక్రియ సక్రమంగా చేశారా లేదా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఓట్లు తొలగించబడిన పది మంది ఇళ్లకు వెళ్లి తనిఖీ చేస్తున్నామన్నారు. ఓటరు వివరాల రికార్డులు భద్రంగా వుంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాలులో ఓటర్ల చేర్పులు, మార్పులు సంబంధించి ట్రంక్ బాక్సులలో భద్రపర్చిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ వెంట కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్లు, సెక్రటరీలు, విఆర్వోలు, బిఎల్‌వోలు తదితరులు వున్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో మేయర్




**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక పొదలకూరు రోడ్డులో గల సూర్య స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్కూల్ నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ధనలక్ష్మి, షేక్ జవీద్, మనోరమలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి లాంటి వ్యక్తి ఉపాధ్యాయులు అని అన్నారు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన గొప్ప గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ వహిదా, ఇన్‌ఛార్జి ఆయూబ్, కరస్పాండెంట్ షంషుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన



**సంగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** అన్నారెడ్డిపాళెం గ్రామంలో శ్రావణ మంగళవారం పురస్కరించుకొని పోలేరమ్మ తల్లి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని వివిద సుగంధ పరిమళ పుష్పాలతో అర్చించారు. పూజా కార్యక్రమాలను బి కోటేశ్వరరావు, గోసుకొండ రాధాకృష్ణ నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

# ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడవాలి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకుని మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురష్కార ప్రధానోత్సవం-2023 కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర పాకల సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ గురువులు అనగా విద్యార్థులకు బాల్య దశ నుండి వివిధ దశలలో విద్యాబుద్దులు నేర్పించి వారిని సమాజంలో ఒక మంచి పౌరునిగా తీర్చి దిద్దేవారని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన సేవలను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో ఉపాధ్యాయులు నడవాలన్నారు. ఉపాధ్యాయులు వారి ఉద్యోగ ధర్మంతో అంకిత భావంతో పనిచేసి దేశానికి మంచి నైతిక విలువలతో కూడిన పౌరులను అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా తనకు విద్యను నేర్పిన గురువును గుర్తు తెచ్చుకున్నారు. గురువులు విద్యా బోధనతో తమ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతారనే నమ్మకంతో తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపుతారని, గురువులు చేసిన త్యాగానికి, సేవలను సమాజం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందన్నారు. నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అనే సూక్తి తల్లిదండ్రుల తర్వాత గురువులకు ఉన్న ప్రాధాన్యం తెలియజేస్తుందని తెలిపారు. క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించి లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహన కల్పించి, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువులు పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. శాసనమంబలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని వృత్తిగా భావించకుండా బాధ్యతగా స్వీకరించి తమ విద్యా బోధనతో సమాజంలో మార్పు తెచ్చి సమ సమాజ స్థాపనకు కంకణబద్దులు కావాలని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ తన ఉపాధ్యాయ వృత్తి ద్వారానే అత్యుత్తమ స్థాయికి వెళ్లారని, వారు ఉపరాష్ట్రపతిగా, దేశానికి రెండో రాష్ట్రపతిగా పనిచేసి తన ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి పేదవానికి విద్య ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నేడు కార్పొరేట్ స్కూల్స్‌లో లేని విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చదువుకు ఎంతో విలువ ఉందని, ప్రతి విద్యార్థిని ప్రయోజకులను చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నేడు విద్యా వ్యవస్థకు స్వర్ణ యుగం లాంటిదన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ భారత మాజీ రాష్ట్ర పతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక మంచి సంప్రదాయం అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఆ వ్యక్తిని సమాజంలో గౌరవంగా జీవించేలా తీర్చిదిద్దేది ఒక్క గురువు మాత్రమేనని అన్నారు. అలాంటి గురుతర బాధ్యత ఉన్న గురువు యొక్క విలువ, ప్రాధాన్యత వెలకట్టలేనిదన్నారు. పునాది గట్టిగా ఉంటే ఆ నిర్మాణం బలంగా, గట్టిగా ఉంటుందని, అలాగే 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఖచ్చితమైన బోధనా పద్దతులు నేర్పించగలిగితే ఆ విద్యార్థి తన జీవితంలో ఖచ్చితంగా ఉన్నతమార్గం వైపు పయనిస్తాడని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఉపాధ్యాయుడు గమణించాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి విద్యాశఖాధికారి నారాయణరావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, నెల్లూరు నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు మొబినా, నెల్లూరు, కావలి ఉప జిల్లా విద్యాశఖాధికారులు రఘురామయ్య, ప్రసన్నలక్ష్మి తదితరులు మాట్లాడుతూ యువత భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఉందని, గురువు లేనిది విద్య లేదని, విద్య లేనిది జ్ఞానం లేదని, పిల్లలను చిన్నతనం నుండి విద్యా బుద్దులతో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది ఉపాధ్యాయులకు దుశ్శాలువా కప్పి జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం




**మర్రిపాడు, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో నెలకొన్న సమస్యలను వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని జిల్లా ట్రైనీ కలెక్టర్ సంజనాసిన్హా తెలిపారు. మర్రిపాడు మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీశ్రీనివాసులునాయుడు అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ తాను శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెలరోజుల పాటు మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తానన్నారు. మండల సమావేశంలో సభ్యులు సభదృష్టికి తెచ్చిన పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం కావడానికి ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. జడ్పీటిసి సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ద్వారా పలు గ్రామాలకు తాగునీటి ఎద్దడి నివారణకు 10ఆర్ఒ వాటర్ ప్లాంట్లను మంజూరు చేయించామన్నారు. ఒకటిరెండుచోట్ల మినహా అన్ని నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. స్థానిక శాసనసభ్యులు గడపగడప కార్యక్రమంలో ప్రతి గృహాన్ని సందర్శిస్తూ ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారానికి ముందుకు పోతుందన్నారు. మండల స్థాయి అధికారులు కూడా గుర్తించిన సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. మండలాధ్యక్షురాలు లక్ష్మీశ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులంతా తప్పక హాజరు కావాలని కోరారు. అధికారులు తమ శాఖల వారీగా సమావేశంలో అడిగిన ప్రశ్నలకు వచ్చే సమావేశంలో పరిష్కరించి తగు సమాచారం తో రావాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో చిలకపాడు, ఏపిలగుంట, పొంగూరు తదితర గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయా పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు సభ ముందు ఉంచారు. సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్, ఇన్‌చార్జ్ తహసిల్దార్ ఆనందరావ్, వ్యవసాయాధికారి రామ్మోహన్, అన్ని మండల స్థాయి అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** పరిపూర్ణమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమీషనర్ ఛాంబర్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమీషనర్ సూచించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారని, పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు వారికి సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించగలమన్నారు. స్వయంగా క్లయిములు అందించిన వారికి తప్పనిసరిగా రసీదులు జారీ చేయాలని తెలియజేశారు. రాజకీయ పార్టీలన్ని ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూల్ లెవల్ ఏజెంట్‌ను నియమించాలని కోరారు. బీఎల్ఓలు ఇంటింటికి తిరిగి ముందస్తు ఓటర్ల జాబితా పనులను పూర్తి చేయనున్నారని వివరించారు. అర్హులైనప్పటికి ప్రస్తుత ఓటర్ల జాబితాలో నమోదు కాని వారు, ఈ ఏడాది జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటర్లుగా నమోదు కావాల్సిన వారు, నివాసం మారినవారు, ఇటీవల మరణించిన వారి సమాచారాన్ని సేకరించి, ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేస్తున్నామని కమీషనర్ ప్రకటించారు. 21 సంవత్సరాలు దాటినా కూడా ఇప్పటి వరకు ఓటు నమోదు చేయించుకోని వారిని ప్రత్యేకంగా విచారించాలని, 80 సంవత్సరాలు దాటిన ఓటర్లను ప్రత్యక్షంగా విచారించాలని, అదే విధంగా ఒకే ఇంట్లో పది మందికి పైగా ఓటర్ల సంఖ్య నమోదు అయినట్లయితే అలాంటి వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా పోలింగ్ స్టేషన్లు మార్పు చేయాల్సి ఉన్న ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా సమస్యలు ఉన్నా ఏఈఆర్‌ఓల దృష్టికి తీసుకురావాలన్నారు. ఒకే ఇంటికి సంబంధించిన కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు పోలింగ్ బూత్‌లలో కాకుండా, ఒకే పోలింగ్ బూత్‌లో ఉండే విధంగా జాబితాలో మార్పు చేర్పులు చేస్తున్నామని కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టీడీపీ-భువనేశ్వరి ప్రసాద్, బీఎస్‌పీ శ్రీరామ్, మురళి, ఏఈఆర్‌ఓలు దేవీకుమారి, నిర్మాలనందబాబా, శ్రీనివాసులు, ధనుంజయరెడ్డి, దశయ్య, ఈడీటీ మాధవి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# తెట్టు ఎస్టీ కాలనీని సందర్శించిన జిల్లా కలెక్టర్





**గుడ్లూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త** ఓట్ల తొలగింపు ప్రక్రియ పరిశీలనకు వెళ్లిన కలెక్టర్ తెట్టు ఎస్టీ కాలనీలో చలంచర్ల విజయలక్ష్మీ దివ్యాంగురాలు నాకు మూడు చక్రాల బండి ఇప్పించాలని, వికలాంగులకు ఇచ్చే ఫించన్ 5000 ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. సంబంధిత అధికారులకు తెలియజేసి పెన్షన్ పెంపుదలకు చర్యలు తీసుకుంటామని, మూడు చక్రాల సైకిల్ ఇప్పిస్తామని కలెక్టర్ ఆమెకు తెలిపారు. ఎస్టీ కాలనీలో ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా చెట్టు కింద గమనించిన కలెక్టర్ పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని పాఠశాలను మనవద్దని పిల్లలను మందలించారు. తెట్టుకు చెందిన వెంకటేశ్వర్లు తండ్రి మోహన్‌రామరాజు మరణించారని ప్రభుత్వ భీమా లక్ష రూపాయలు ఇస్తామంటున్నారని 5లక్షలు ఇప్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు మీతో మాట్లాడతారని అర్హత ఉంటే ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఓట్ల తొలగింపు పై కలెక్టర్ విచారణ**

**జలదంకి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** ఓటర్ల జాబీతా లో మార్పులు, చేర్పుల ప్రక్రియ పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ జమ్మలపాలెం దళిత కాలనీలలో విచారణ చేపట్టారు. మంగళవారం జలదంకి మండలం లో పర్యటించిన కలెక్టర్ ఎం. హరినారాయణన్ నేరుగా జమ్మలపాలెం దళిత కాలనీ లోకి వెళ్లి ఓటర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చనిపోయిన ఓట్ల తొలగింపు, మరియు నమోదు చేసిన ఓట్ల ప్రక్రియ సక్రమంగా ఉందా అనే విషయం, ఇతర ప్రాంతాల్లోకి తరలివెళ్ళిన వారి ఓట్ల తొలగింపు పై వారి వారి ఇళ్ళకు వెళ్ళి పరిశీలించారు. మృతి చెందారా, నివాసం మార్చుకున్నారా వంటి వివరాలను ఆరా తీసారు. ఓట్లు తొలగించే ముందు కుటుంబ సభ్యులకు తెలియజేశారా లేదా అని కూడా ఆరా తీసారు. తమకు తెలియజేసిన అనంతరమే తొలగించారనీ మరణించిన వారి కుటుంబ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. తహశీల్ధార్ పద్మావతి, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విజేత స్కూల్‌లో గురుపూజోత్సవం,కృష్ణాష్టమి వేడుక



**పొదలకూరు సెప్టెంబర్ 6(ప్రభాతవార్త** స్థానిక రామమందిరం వీధిలో గల విజేత స్కూల్ నందు మంగళ వారం గురుపూజోత్సవం , ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను వేడుకగా నిర్వహించారు.తొలుత సర్వే పల్లి రాధాకృష్ణనన్ చిత్రపటానికిపూలమాలతో సత్కరించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజేత పాఠశాల ఉపాధ్యాయులు రాధాకృష్ణా జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడానికి గల కార ణాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే ముందస్తు కృష్ణాష్టమి వేడుకలో భాగంగా గీతాసారాంశం మనిషి జీవన విధానానికి ఏలా ఉపయోగపడుతుందనే అంశాన్ని విద్యార్థులకు బోధపడేలా వివరించా రు. శ్రీకృష్ణ,రుక్మి ణి,సత్య భామ,వస్త్రదారణలో వచ్చిన పిల్లలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఉట్టి కార్యక్రమంలో విద్యార్థు లు,ఉపాధ్యాయులు ఆనందంగా పాల్గొన్నారు.పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ ని,ఉపాధ్యా యుల్ని సత్కరించడంతోపాటు ముందురోజు నిర్వహించిన ఉపాధ్యాయుల ఆటపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీకృష్ణు డు,సత్యభామ వేషదారణలో ఉన్న విద్యార్థులను చూసి మైమరచి పాద నమస్కారం చేసుకున్నా రు .ఈకార్యక్రమంలో విజేత ఇంగ్లీషుమీడియం స్కూల్ యాజమాన్యం,కరస్పాండెంట్ జి.కామాక్షి, ప్రధానో పాధ్యాయురాలు టి .స్వప్న,డీన్ పి.కవిత, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీలను వంచించిన జగన్‌మోహన్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** వైసిపి హయాంలో మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం టిడిపి కార్యాలయంలో ముస్లీం మైనార్టీలతో జరిగిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో మైనార్టీలకు పెద్ద పీటవేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పూర్తి స్థాయిలో విస్మరించడమేకాక వారిపైన దాడులు జరుగుతున్నా మౌనం వహించారని విమర్శించారు.ఇస్లాం బ్యాంకు ఏర్పాటు చేస్తానని చెప్పి దానిని చేయలేదని అన్నారు.ముస్లీం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి దానిని కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు.దుల్హాన్ పథకాంకి పదోతరగతి అర్హతవుండాలని లింకుపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వైసిపి హయాంలో ముస్లీంలపైన ఎక్కడబడితే అక్కడ దాడులు చేస్తున్నారని ఆరోపిం చారు.కడపలో అజీజ్ అబ్దుల్ కుటుంబం వైసిపి నాయకుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని జగన్‌మోహన్‌రెడ్డి దాని విషయం ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. ముస్లీం బాలిక పదోతరగతిలో ఉత్తమ మార్కులు తెచ్చుకుంటే పాఠశాల నుండి వైసిపి నాయకుడు తన బిడ్డకోసం ఆపాపను టిసి ఇప్పించి బయటకు పంపిస్తే,ఆపాప ఆత్మహత్య చేసుకొని మృతి చెందిందని ఆరోపించారు. వైసిపి హయాంలో మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హాయంలో మైనార్టీలకు పెద్ద పీట వేసిందని చెప్పారు.ఈ సందర్బంగా ముస్లీం నాయకులు మాట్లాడుతు టిడిపి అధికారంలోకి వస్తే ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్‌లాగా,ముస్లీం సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని వారు దినేష్‌రెడ్డిని కోరారు.అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతువిభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తలహరికృష్ణా, మైనార్టీనాయకులు బషీర్‌బాయి,జాపర్‌భాయి, షబ్బీర్,సర్దార్,అహ్మద్ భాషా ,జాకిర్, సుల్తాన్, ,బాబు,అహ్మద్, అక్తర్, సందానిభాయి, షామిరి, ఫజిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు అన్నదానం చేసిన స్టెల్లా



**కావలి రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** నెల్లూరు నగరానికి చెందిన సంయుక్త సేవా సంస్థ సభ్యురాలు, దాత స్టెల్లా కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌర వా ధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, సంస్థ గౌరవ సలహాదారులు యం.అజిత్ బాబు, యం.వి.ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు మాట్లాడారు. సంస్థ పర్యవేక్షణలో వున్న పిల్లలకు స్టెల్లా రుచికరమైన భోజనాన్ని అందించడం అభినందనీయమని తెలిపారు. స్టెల్లాను వారు అభినందించారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## జలదంకి లో ఘనంగా గురు పూజోత్సవం




**జలదంకి,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** విద్యను భోదించే గురువును దైవంగా గౌరవించడం మన సాంప్రదాయం ,విద్యా దాతలకు అత్యంత గౌరవాన్ని ఇచ్చే గురుపూజోత్సా వాన్ని జలదంకి మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.స్థానిక విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖాధికారి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమము ఆహుతులను ఆకట్టుకుంది.దేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ న్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఎంపిడిఓ శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన గావించారు.ప్రార్ధనా గీతంతో మొదలైన కార్యక్రమములో సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను ,ఆయన ఉపాధ్యాయ వృత్తిలో రాణించి,రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవిని అలంకరించిన వైనాన్ని గూర్చి వివరించారు.వృత్తిలో అంకితభావం కనబర్చి ఉపాధ్యాయు లందరూ పిల్లలను తీర్చిదిద్ది వారు అత్యున్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడాలనీ పిలుపునిచ్చారు. మం డలం లోని పలు పాఠశాలలో విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యా యులను దుశ్శాలువాలతో సత్కరించా రు.వారు ఆదర్శప్రాయులనీ కొనియాడారు.ఈ కార్యక్రమములో ఎంపి డిఓ శ్రీధర్ ,రెండవ విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక ప్రాధమిక పాఠశాలలో :** సర్వేపల్లి రాధాకృష్ణ న్ జయంతి పురస్కరించుకొని జలదంకి ప్రాధమిక పాఠశాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు.సక్షేం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమములో తహాశీల్ధార్ పద్మావతి పాల్గొని ప్రసంగించారు.ఉపాధ్యాయ వృత్తికే వన్నే తెచ్చిన మహానీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు.దివ్యాంగులైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో సక్షేం జలదంకి మండల కన్వీనర్ వడ్డే శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** డాక్టర్ సరే ్వపల్లి రాదాకృష్ణన్ జన్మదినం పురస్క రించుకొని మండలంలో 15 మంది ఉపాధ్యాయులను మండల వైసిపి కన్వీనర్ చెర్లో సతీ ష్‌రెడ్డి ,ఎంపిడిఒ పెంచలశ్యామ్ , ఎంఇఒ దిలీప్‌కుమార్,15 వవార్డు కౌన్సిలర్ బిట్ర గుంట ప్రమీలమ్మ ఘనంగా సన్మానిం చా రు.ఈకార్యక్రమంలో ఉపాధ్యా యని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ మాహ్ కార్యక్రమం




**కొడవలూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని రాజుపాలెం సెక్టార్, గండవరం గ్రామ పంచాయితీలోని అంగవాడీ కెంద్రం సూపర్‌వైజర్ నాగభూషణమ్మ మరియు యల్లాయపాలెం పంచాయితీలోని యల్లాయపాలెం -1 అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్ఠికాహార మాసోత్సవాలలో భాగంగా పోషణ్ మాహ్ కార్యక్రమాని మంగళవారం సూపర్‌వైజర్ పద్మావతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు, బాలింతలకు హెల్త్ చెకపులు మరియు పౌష్ఠికాహారా ప్రముఖ్యతను వారికి వివరించి తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గండవరం వైసీపీ నాయకుడు రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, అంగన్వాడీ కేంద్రం సూపర్‌వైజర్ నాగభూషణమ్మ, ఎన్ఎం మమత, ఆశవర్కర్ చంద్రశేన, అంగన్వాడీ వర్కర్స్ షంషాద్, రాధిక, ప్రియదర్శిని, మమత, ఉమ, రాజేశ్వరి,యల్లాయపాలెం అంగన్వాడీ కేంద్రం మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, భాలింతలు పాల్గొన్నారు.

## అనిల్ ప్రోద్బలంతోనే అక్రమ కేసులు బనాయించారు



**నెల్లూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ ప్రోద్బలంతోనే తమకు ఎలాంటి సంబంధం లేకపోయినా, తమపై అక్రమ కేసులు బనాయించారని తెలుగుదేశం పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు ఆరోపించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం జరిగి వారు ఘర్షణకు దిగితే ఆ కేసును తనపై బనాయించారని ఆవేదన వ్యక్తంచేశారు. అనిల్‌కుమార్ చేస్తున్న అక్రమాలు, అరాచకాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని అది సహించలేకు పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని తనతోపాటు 14మందిపై ఈ కేసును పెట్టారన్నారు. అనిల్‌కి ఏమాత్రం సిగ్గు, శరం ఉన్నా తన భార్యభర్తలతో వచ్చి ఈ కేసులో తనకు ఎలాంటి సంబంధం ఉందో దేవుడు ఎదుట ప్రమాణం చేయాలని సవాలు చేశారు. తాను కూడా దేవాలయానికి వచ్చి తనపై బనాయించిన కేసుకు సంబంధించి తనకు ఎలాంటి సంబంధంలేదని దేవుడు ముందు ప్రమాణం చేస్తానన్నారు. బాలాజీనగర్ సీఐ నాయక్ అనిల్‌కుమార్ ఏది చెపితే అది చేస్తున్నాడని నగరంలోని పోలీసుస్టేషన్లలో పరిధిలో ఎక్కడ ఏమి జరిగినా నాయక్‌కి సంబంధం లేకున్నా ఆయన జోక్యం మాత్రం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న యాదవ కులస్తులందరూ అనిల్ చేస్తున్న దౌర్జన్యాలను మనస్సులో ఉంచుకుని ఆయనకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నగర అధ్యక్షురాలు రేవతి మాట్లాడుతూ పార్టీ తరపున పోరాటం చేస్తున్నామని ఓర్వలేని అనిల్ తమపై కేసులను నమోదు చేయిస్తున్నారన్నారు. అనిల్ తమను పదేపదే లక్ష్యంగా చేసుకుని తమ షాపును కూల తోయించడమే కాకుండా మనుషులను పెట్టి తనపై దాడి చేయించాడని ఆరోపించారు. గతంలో తమను ఇబ్బందులకు గురిచేసినందు వల్లే ఆ పదవి పోయిందన్నారు. ఇప్పటికీ ఇంకా ఇబ్బంది పెడుతున్నాడని మా గోష్టతో అనిల్ ఈసారి రాజకీయాల్లో తుడచిపెట్టుకు పోతాడని శాపనార్థాలు పెట్టింది. నగర ప్రజలు అనిల్ మహిళలపై చేస్తున్న దాడులను దృష్టిలో ఉంచుకుని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం



**నెల్లూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ పార్టీ, జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర ఆర్థికంగా చితికిపోయిందని, అభివృద్ధిలోకి రావాలంటే నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమౌవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 47వ డివిజను పరిధిలోని నారాయణరావుపేటలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆ డివిజను ఇన్‌చార్జ డాక్టర్ గణేష్‌కుమార్, కల్వకుంట్ల సుదా, నాగార్జున, కే భాస్కర్, ఏ చంద్రశేఖర్, సీకే వెంకటేశ్వర్లు, పద్మబాయి, సునీత, వి చంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణనన్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి



**కలువాయి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తీసుకొని వచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను,ఉపాధ్యాయ,ఉపాధ్యాయినులు ఆదర్శంగా తీసుకోవాలని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్ కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎంపియుపిఎస్ పాఠశాల పర్లకొండ కె.శ్రీనివాసులు, కుల్లూరు ఎంపిపిఎస్ ఎస్‌సి పాఠశాల ఉపాధ్యాయులు కె భాస్కర్, అదే విధంగా కలువాయి ఎంపిపిఎస్ ఎస్‌సి పాఠశాల ఉపాధ్యాయని యు .తిరుపతమ్మలకు మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన వారికి ఆత్మయ సన్మాన అభినందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈఈ సందర్బంగా వారికి మెమోంటో,ప్రశంసాపత్రం,అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో ఎంఇఒ-1,ఎంఇఒ-2 బాలకృష్ణారెడ్డి,శేషగిరిరావు,ఎంపిడిఓ నారాయణ,ఉపాధ్యాయ సంఘనాయకులు,కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కెరఫీ,ఉపాధ్యా యని,ఉపాధ్యా యులు,సిఆర్‌పిలు పాల్గొన్నారు.

**వివేకానంద పాఠశాలలో** కలువాయిలోని వివేకానంద హైస్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ కె ఎం శ్రీదర్‌రెడ్డి ఆద్వర్యంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు




**సంగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** సంగంలోని బెస్తపాళెం అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టి కాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి తల్లులకు గర్భ వతుల కు,పౌష్టికాహారం యొక్క విశిష్టత గురించి వివరించారు.ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు ఇవ్వాలని తద్వారా తల్లిబిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. తల్లి,బిడ్డ క్షేమంగా ఉండాలని రక్తహీనత లేకుండా చేయాలని ప్రభుత్వం ఎంతో విలువైన పౌష్టికాహారాన్ని అందిస్తుందని ప్రతితల్లి ,గర్భవతులు పౌష్టికాహారంతీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకుజన్మనివ్వాలని ఆమెకోరారు.తల్లులకు,బిడ్డలకు పౌష్టికాహారాన్ని అందించారు.

## 2024 ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్



**పెనుబర్తి(రాపూరు),సెప్టంబరు 5 ప్రభాతవార్త** రాష్టంలోని ప్రతిపక్షాలు ఎన్ని దుష్టపన్నాగాలు పన్నినా 2024 ఎన్నికలలో వైఎస్‌ఆర్‌సిపి అఖండ విజయం సాధించి తిరిగి మరలా ముఖ్యమంత్రిగా రెండవ సారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోంటారనితిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, వైసిపి వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాపూరు మండలంలోని పెనుబర్తి సచివాయం పరిధిలోని నాగావారిపల్లి, పెనుబర్తి గ్రామాలలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తోలిసారిగా గ్రామానికివచ్చిన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి గ్రామ వైసిపి నాయకుడు కోప్పల లిలామోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ప్రతి ఇంటికి వెల్లి వారికి సియం జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పదవీ కాలంలో వారికి ఎంత మేరలబ్ధీ చేకూరిందో వివరించారు. రాష్ట ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వారికి అందుతున్నాయా లేదా అని ప్రజలను అప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఎవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈయన వెంట పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, వైసిపి నాయకులు పాపకన్నుదయాకర్ రెడ్డి,బత్తిన పట్టాబిరామి రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, పెనుబర్తి యంపీటీసి మాదమాల లక్ష్మీ కుమారి, మాదమాల శ్రీహరి రెడ్డి,యంపీడీఓ అప్పాజీ, తహశిల్దార్ ఐ.వి ప్రసాద్,మండలంలోని అన్ని శాఖల అధికారులు, గ్రామ సచివాయంసిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పలువరు యంపీటీసిలు, పలు గ్రామాల సర్పంచ్‌లు,పెద్ద ఎత్తున వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాధవాలో ఘనంగా క్రిష్ణాష్టమి,ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**రాపూరు,సెప్టంబరు 5 ప్రభాతవార్త** మండల కేంద్రమై రాపూరులోని మాధవా ఇంగ్లీషు మీడియం పాఠ శాలలో మంగళవారం క్రిష్ణాష్టమి వేడుకలు,ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ డాక్టర్ తులసీ రామ్ మాట్లాడుతూపాఠశాల స్థాపించిన తోలి ఏడాది నుండి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా క్రిష్ణాష్టమి వేడుకలు, ఉపాధ్యాయ దినోత్సవంవేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రిష్ణాష్టమి ద్వారా మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియపరిచేలా విద్యార్దులకు తెలియ చెప్పాడం జరి గిందన్నారు. అజ్ఞానమనేడి అంధకారం నుండి విద్యార్థులను రక్షించేవాడు గురువు అన్నారు.ప్రతిఒక్కరు స మాజంలో గురువులు చేప్పే విదానాన్ని అచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు,పెద్ద ఎత్తున పాఠశాల విద్యార్దీనీ, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గోన్నారు.

## అందరికి ఆదర్శప్రాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్



**సిద్దవరం(రాపూరు),సెప్టంబరు5ప్రభాతవార్త** సమాజంలోని అందరికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని సిద్దవరం యంపీపీ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ షకీలా తెలిపారు. మంగళవారం పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణజయంతి సందర్భంగా సహఉపాధ్యాయుడు గౌస్‌మోహిద్దిన్‌తో కలసి రాధాకృష్ణన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరంవారు మాట్లాడు తూ డాక్టర రాధకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది జరుపుకోవడం జరుగు తుందన్నారు.ఆయన మన దేశానికి రెండు పర్యాయాలు ఉపరాష్టపతిగా, ఒక పర్యాయం రాష్టపతిగా పనిచేసినట్లు విద్యార్ధులకువివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్దులతో కలసి మొక్కలను నాటారు.

## సేవాభారత్ ట్రస్ట్‌లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం




**రాపూరు,సెప్టంబరు5ప్రభావార్త** మండల కేంద్రమైన రాపూరులోని సేవాభారత్ ట్రస్ట్ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు లీలా కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపఠానికిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయునిగా, ఉపరాష్టపతిగా, రాష్టపతిగా రాధక్రిష్ణన్ చేసినసేవలను విద్యార్ధినీలకు వివరించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఈ సందర్బంగా ఆటల పోటీలు నిర్వహించి గెలుపోందిన వారికి బహుమతులు ఆందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్ధినీలు పాల్గోన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి నిరోధకులపై చర్యలు చేపట్టండి



**నెల్లూరుఅర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, అలాగే తమ అభివృద్ధి నిరోధకులపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని తాము జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ నెల్లూరు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయ అధికారులు దివ్యాంగుల సమాఖ్యలు, గ్రూపులు, సెప్ లోన్లు, పీఎం స్వానిధి లోన్లు మరియు ఇతర దివ్యాంగుల సంక్షేమ పథకాలను మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, సిటీ మిషన్ మేనేజర్, సీవోలు, ఆర్పీలు ఇతర సిబ్బంది దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధికి, బ్యాంకు లింకేజి రుణాలు ఇప్పించకుండా వారి అభివృద్ధి నిరోధకులుగా మారి జిల్లాలో పలు చోట్ల దివ్యాంగులను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయాలపై సమగ్రంగా జేసీతో చర్చించి నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా కమిటీ ద్వారా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, జిల్లా కార్యదర్శి యస్థానీ బాషా, కార్యవర్గ సభ్యులు రఫి, జబ్బార్, మహేంద్ర, లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కావలి రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారంకావలి మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేసి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కావలి మండల పరిషత్ అధ్యక్షురాలు ఆలూరి కొండమ్మ, ఎంపిడివో కృష్ణమోహన్, ఎంఇవోలు గోవిందయ్య, సి.హెచ్.వెంకట సుబ్బయ్య, మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రబాబు హయాంలోనే అభివృద్ధి



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** చంద్రబాబు హయాంలోనే రాష్ట్రాభివృద్ధి జరిగిందని కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కున్నారు.బుచ్చిరెడ్డిపాళెం 2 వార్డులో జరిగిన ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న అనేక సంక్షేమపథకాలు ఎత్తివేశారని దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో చంద్రన్న భీమా ప్రజలకు ఎంతగానో ఉపయోపడుతుండేదని దానిని పేరుమార్చిఅయినా పెట్ట వచ్చుకదా అని ఆయన సూచించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన సర్వం ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గ్రామాలలో రోడ్డు లేవు,డ్రైనేజిలు లేవు, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని చెప్పారు.వేల మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చామని చెబుతున్న వైసిపి నాయకులు ఒక్కసారి కాలనీలకు వచ్చి ప్రజల్ని విచారిస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ఎక్కడికి వెళ్లానా మాకు ఇళ్ల స్థలాలు రాలేదు అయ్యా, మాకు రేషన్‌కార్డులు ఎత్తివేశారు అయ్యా. అంటు ప్రజల రోదనలు వినిపిస్తున్నాయని ఆయన విమర్శించారు.జగన్‌మోహన్‌రెడ్డి పాలనపైన ప్రజలు విసిగిపోయి వున్నారని 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తద్యమని అన్నారు.ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతువిభాగం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య,రామానాయుడు,బత్తల హరికృష్ణా,జూగుంట పురుషోత్తమ్,కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్,దొడ్ల కోదండరామిరెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్,సొల్లేటిప్రభాకర్, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్,కోవూరు నాయకులు మల్లారెడ్డి,కొడవలూరునాయకులు చక్కామదన్‌మోహన్,ఇందుకూరుపేట నాయకులు అమరేంద్రరెడ్డి,దశరద్,వల్లూరు శ్రీనివాసులు,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవాలు



**బిట్రగుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలంలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకున్నారు. కడనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎస్.రెడ్డి, కావలి రూరల్ మండలం సర్వాయపాలెం హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న పి.వెంకట రమణను, ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న శ్రీలక్ష్మిని సత్కరించారు.గురుపూజోత్సవ విశిష్టతను, గురువుల యొక్క బాధ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్.వి.రమణారెడ్డి, అన్ని విభాగాలధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. కప్పరాళ్ళతిప్పలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, ఎంఇవో 1,2 నరసింహరావు, జయమ్మల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించి విశేష ప్రతిభ కనపర్చిన ఉపాధ్యాయులను సత్కరించారు. అలాగే విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం. రవీంద్రనాధ్‌ఠాగూర్, పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. అలాగే మండలంలోని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాలు నిర్వహించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహార మాసోత్సవాలు



**బిట్రగుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె సెక్టార్ పరిధిలో పాతపాళెం, చెన్నారాయునిపాళెంలో,బోగోలు సెక్టార్‌లో తెల్లగుంటలో మంగళవారం పోషకాహార మాసోత్సవాల్ని నిర్వహించారు. జువ్వలదిన్నె సెక్టార్ పరిధిలో సూపర్‌వైజర్ బి.వి.సుభాషిణి ఆధ్వర్యంలో, తెల్లగుంటలో సూపర్‌వైజర్ కోటేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాల్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పోషక విలువల్ని పెంపొందించే ఆహారం గురించి, చిరుధాన్యాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భవతులు, బాలింతలకు సరఫరా చేయబడే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలలో మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ సహాయకులు, ఎఎన్‌యంలు, తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**వరికుంటపాడు,,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త** :గురువుగా విద్యాభివృద్ధికి ఎనలేని సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం రోజున నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా మండలంలో వివిధ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించి,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.వరికుంటపాడు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.వీరభద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దిన్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ సమాజ స్థాపనలో గురువులే కీలక పాత్ర వహిస్తూ,విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయునీ పాత్ర ఎంతో కీలకమైనది అని అన్నారు.కాబట్టి ప్రతి విద్యార్థి కూడా క్రమ శిక్షణ తో మెలిగి, గురువులను గౌరవించాలనీ సూచించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన అనేక సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి.అలాగే పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఎల్.చలపతి రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులును ఘనంగా సన్మానించారు.తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.మాలకొండయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులను దుశ్శాలవా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అలాగే కృష్ణగాంధీపురం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులే స్వయంగా తయారు చేసిన పూల బోకేలను అందజేసి ఉపాధ్యాయురాలు భవాని లకు గురు పూజత్సోవం శుభాకాంక్షలు తెలిపారు.తూర్పు బోయమడుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.గువ్వాడి ప్రాథమికోన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు మౌలాలి,వేణు,శ్యామల,జయశ్రీ,సుజాత,ఉప్పుకొండయ్యయాదవ్,రావెళ్ళ నాగార్జున,డి.వెంకటేశ్వరరావు,ఎల్‌వి నారాయణ,షేక్ కరిముల్ల,చంద్రశేఖర్ రెడ్డి , నిజాముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలి



**వరికుంటపాడు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** చిన్ననాటి నుండి విద్యార్థులు సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలనీ మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దిన్ అన్నారు.స్థానిక ఉన్నత పాఠశాలలో సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ షావుద్దిన్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమనీ ,చిన్నారులు కూడా సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు.ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా పుస్తనాలను అందించిన సమరతా సేవా సంస్థను అభినందిచారు.ఈ సందర్భంగా సనాతన ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జ్ పొద్దుకూరి నారాయణరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామనీ ,అందులో భాగంగా నేడు గురుపూజోత్సవం సందర్భంగా చిన్నారులకు సుమారు 300 మందికి నోటు పుస్తకాలను అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు డి.వీరభద్రయ్య,ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ఈసి మెంబర్ చల్లగాలి వెంకట మోహన్ ,మండల వైస్ ప్రెసిడెంట్ మహేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ బి.శివారెడ్డి,ఈసీ మెంబర్ లు మధుకృష్ణ,వై సూర్యనారాయణ,ఉపాధ్యాయులు మౌలాలి,వేణు,శ్యామ ల,జయ శ్రీ,సుజాత, పి.ఉప్పు కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లికి ఘన నివాళులు



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రం ప్రాంగణంలో మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అటువంటి మహనీయుని బాటలో నేటి ఉపాధ్యాయులు ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, సీఆర్‌పీలు, మండల విద్యాశాఖ ఉద్యోగులు ఉన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** : గర్భవతులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని అట్ల కాలనీలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా వారు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, ఎంఎస్‌కే రాజకుమారి, సాయిలలిత, అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల, విజయ, తదితరులు ఉన్నారు.

## మీ సమస్యల పరిష్కారాం కోసం నిరంతరం పనిచేస్తా



**నెల్లూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** మీ సమస్యల పరిష్కారం కోసమే నిరంతరం పనిచేస్తానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చెప్పారు. మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజను పరిధిలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో నాకు అండగా ఉన్న మీ అందరికి చేతులు జోడించి పాదాభివందనం చేస్తున్నానన్నారు. ఎమ్మెల్యే అంటే శ్రీధర్‌రెడ్డిలాగా ఉండాలి అనే విధంగా పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అరవ శాంతి, అరవ శ్రీనివాసులు, కనపర్తి గంగాధర్, కె భాస్కర్, వి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లి,బిడ్డ క్షేమం



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బిసి,బెస్తపాళెం అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చెర్లో సతీష్‌రెడ్డి, ఎసిడిపిఒ అరుణ ,సూపర్‌వైజర్ శకుంతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసిడిపిఒ మాట్లాడుతు తల్లి,బిడ్డ క్షేమంగా ఉండాలని రక్తహీనత లేకుండా చేయాలని ప్రభుత్వం ఎంతో విలువైన పౌష్టికాహారాన్ని అందిస్తుందని ప్రతి తల్లి ,గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు.పుట్టిన బిడ్డకు తప్పకుండా ముర్రుపాలు ఇవ్వాలని ఆమె సూచించారు.వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎంఎస్‌కె లక్ష్మీ, సిహెచ్ సిందూర, పి సుమలత, గర్భవతులు,బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

## కొండూరు జాలయ్యను పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామానికి చెందిన కొండూరు జాలయ్యకు మెదడులోని నరాలు చిట్లి నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం నారాయణ వైద్యశాలకు వెళ్లి జాలయ్యను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాటితో పాటు కాటంగారి రవీంద్ర, తిరుపతి, కుటుంబ సభ్యులు వున్నారు.

## సలీమ్‌ను పరామర్శించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** నూరుబాషా, దూదేకుల ముస్లీం బీసీ సంక్షేమ సంఘం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు నెల్లూరు నగరం శాంతినగర్‌లోని సలీమ్ ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సలీమ్‌ను బీద మస్తాన్‌రావు పరామర్శించారు. ఆయన కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, ఆమె మృతి పట్ల ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. అనంతరం బీద మస్తాన్‌రావు సలీమ్‌తో కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మాజీ అధ్యక్షులు దేవరాల సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు హరిబాబుయాదవ్, గవర్నమెంట్ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ డాక్టర్ మస్తాన్‌బాషా, నూరుబాషా సంఘం నాయకులు బాబర్‌జాన్, హుస్సేన్‌సాహెబ్, ఖాజావలీ, యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్, షరీఫ్, మౌలాలి, సందానీ, అంకయ్య, శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

## యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** యానాదులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.సి.పెంచలయ్య స్పష్టం చేశారు. నెల్లూరు నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలో ఆయన మాట్లాడుతూ యానాదులను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప పదవులను మాత్రం కేటాయించడంలేదన్నారు. యానాదులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని, యానాదులు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో అసెంబ్లీ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. యానాదులు మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పేలాగా తమ నిర్ణయం ఉండబోతుందని చెప్పి గుంటూరులో జరిగే మహాసభకు యానాదులు అందరూ హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరువీధి సతీష్ చంద్ర, జిల్లా కోశాధికారి ఎల్లంపల్లి రమేష్, జిల్లా నాయకులు మాణికుల మురళి, ఎల్లంపల్లి శ్రీనివాసులు, రేపల్లె మధు, పొట్లూరు ప్రసాద్, ఉష, ఇండ్ల రమ్య, కొల్లూరు వరలక్ష్మి, ప్రభావతి, ఇండ్ల రమాదేవి, పొట్లూరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి.. ఆదర్శనీయుడు



**కోవూరు,సెప్టెంబర్5 ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకు అందరికీ అదర్శనీయులని ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పేర్కొన్నారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నతా పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పుస్కరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిందడంలో ఉపాధ్యాయులే కీలక పాత్ర అన్నారు. తల్లిదండ్రులు తరువాత గురువుకు మన సంస్కృతిలో గొప్ప స్థానం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి 6 మందిని పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెమెంటో, శాలువా, పూలమాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు,కార్యలయ సిబ్బంది ఉన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి.

## దయానిధి స్టాలిన్ చేసిన ప్రకటన సరికాదు



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ఇండియా కూటమి మైనార్టీల ఓటు రాజకీయాల కోసం సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తమిళనాడు మంత్రి దయానిధి స్టాలిన్ చేసి ప్రకటన సరైనది కాదని నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ అన్నారు. కోవూరులో మంగళవారం బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురందేశ్వరి ఆదేశాలతో ప్రతి ఇంటికి వెళ్లి బియ్యం, మట్టి సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల జీవనవిధానంలోనే సనాతన ధర్మం ఇమిడి ఉందన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారి కుటుంబంలో నేటికి కూడా పెద్దలు సనాతన ధర్మాన్ని అనుసరిస్తున్నారన్నారు. సనాతన ధర్మంపై కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి వెంటనే వాటిని ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నేతలు నగేష్, మల్లికార్జున, జనార్ధన్, జయచంద్ర, భాస్కర్‌లు ఉన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తిలలో ఉత్తమమైనది



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో సర్వోత్తమమైనదని, నేటి ఆధునిక విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు మార్గదర్శకం వహించారని .డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో మంగళవారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణాన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ సాంకేతిక యుగంలో ఉపాధ్యాయుని పాత్ర మరింత ప్రధానమైందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే మరింత వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాధిపతి మురళీకృష్ణ, విభాగాధిపతులు అధ్యాపక బృందం ఉన్నారు.

## సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అటువంటి వారు పూజ్యనీయులని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజ న్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని అటువంటి చదువుకు మూలమైన గురువులను ఎవ్వరూ జీవితంలో మర్చిపోరాదన్నారు. దైవం కంటే ముందు గురువుకే ప్రధాన స్థానం అని అటువంటి గురువులు పూజ్యనీయులని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. శాస్త్రవేత్తలుగా ఉన్నత పదవులు అలంకరిస్తున్న వారంతా గతంలో పాఠశాలల్లో చదివిన వారే అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి మాట్లా డుతూ గురువుకు ఉన్న స్థానం ఎవ్వరికీ లేదని, అటువంటి గురువులను ప్రతి ఒక్కరూ మననం చేసుకో వాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీ డీవో శ్రీహరి, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈ వో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, శ్రీహరి, రాధారాణి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, జుబేర్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18 మందికి శాలువా , పూలమాల మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## తొలగించిన ఓట్లపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆరా



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల ఓటర్ సర్వేకు సంబంధించి మృతిచెందిన, గ్రామంలో నుంచి పర్మినెంట్‌గా వేరే ప్రాంతానికి వెళ్లిన, ఇక్కడి నుంచి వేరే నియోజకవర్గానికి మార్చుకున్న ఓటర్లకు సంబంధించి వారి ఇంటికి వెళ్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌కే ఆసీఫా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె బీఎల్‌వోలు మీ ఇంటికివచ్చారా.. మృతిచెందిన వారి వివరాలను మీరే ఇచ్చి తొలగించమన్నారా అనే విషయాలపై వారిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు.తహసీల్దార్ ఎం. పద్మజ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, బీఎల్‌వోలు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణ మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగ రాజు స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా భక్తబృందం సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## మేనిఫెస్టోపై ప్రచారం చేయండి



**నెల్లూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** ప్రజల భవిష్యత్తుకు భరోసాగా ఉంటూ, చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం చెయ్యాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం నారాయణ మెడికల్ కళాశాలలోని క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి చైతన్య రథయాత్రలో ప్రచారం చేసిన అంశాలపై చర్చించారు. ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఏడాది రైతుకు అందించనున్న ఆర్థిక సాయం, ఇంటింటికి సురక్షిత నీటి సరఫరా, 20లక్షల మంది యువతకు ఉపాధి కల్పన, బీసీలకు రక్షణ చట్టం తీసుకురావడం లాంటి అంశాలను వారికి ఆయన వివరించారు. అధికారంలోకి వచ్చాక ఐదేళ్ళలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధానాలను కార్యకర్తలకు తెలియచేశారు. ప్రతి అంశాన్ని ప్రజలకు చేరువ చేసి పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని సూచించారు. అధికారంలోకి వచ్చాక ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నారాయణ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, కప్పిర రేవతి, కప్పిర శ్రీనివాసులు, అరవ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీసీ నెల్లూరు చాప్టర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 5,ప్రభాతవార్త**



నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరులోని మినర్వా గ్రాండ్‌లో జరిగిన ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ నెల్లూరు ఛాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్(ఏసీసీ)ప్రెసిడెంట్ డాక్టర్ వీఎల్ ఇందిరా దత్, నెల్లూరు చాప్టర్ చైర్మన్ రంగయ్య నాయుడు తదితరులు ఎంపీ వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం 35మంది సభ్యులతో ప్రారంభమైన ఏసీసీ సంస్థలో నేడు 1350 మంది సభ్యులు ఉండటం గొప్ప విషయమన్నారు. సంస్థ చెన్నై, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తర్వాత నెల్లూరులో 5వ చాప్టర్‌ను ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాతో పాటు రాయలసీమలోని అన్ని జిల్లాలకు సేవలు అందుతాయన్నారు. ఏసీసీ సేవల విస్తరణలో ప్రెసిడెంట్ ఇందిరా దత్ కృషి చాలా ఉందన్నారు. నెల్లూరులో కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులతో వాణిజ్యపరంగా అనేక అవకాశాలు ఉన్నాయని, నెల్లూరు ఛాప్టర్ ఇక్కడ ఉత్తమ సేవలు అందించాలని కోరారు. అనంతరం ఏసీసీ నెల్లూరు ఛాప్టర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీసీలో నూతనంగా సభ్యత్వం తీసుకున్న పలువురికి ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్యాక్స్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కృష్ణమోహన్, ఏసీసీ సభ్యులు ఎస్వీ రమేష్, బలరాం నాయుడు, జిల్లాకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు



**వరికుంటపాడు, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** జిల్లాస్థాయిలో అత్యుత్తమ సేవలందించిన వరికుంటపాడు మండ లానికి చెందిన ఐదు మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై గురుపూజోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మండలంలోని జడదేవి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పి.బాలకుమారి, నార్తు కొండాయపాళెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కె.రమణయ్య, పాపన్నగారిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్యాం సుందర్ ప్రసాద్, తూర్పు చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కె.ప్రసాద్,ధర్మవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ .శ్రీనివాసులు లు అత్యుత్తమ సేవలందించి జిల్లా స్థాయిలో అవార్డులు స్వీ కరించారు.ఈ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను ఎపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. బాలకృష్ణ,జిలాని భాష,జిల్లా కార్యదర్శి దొడ్డ.మాల్యాద్రి మండల భాధ్యులు ఎం.తిరుపతయ్య,వి .వెంక టేశ్వరరెడ్డి ,కె.మురళికృష్ణ,సిహెచ్ సుబ్బారావు,షేక్ భాష మొహిద్దిన్,కె.నాగేశ్వరరా వు,పి.మాల్యాద్రి, ఎ.మా ల్యాద్రి,ఎంవి.వెంకటసుబ్బయ్య,జిసి నరసింహరావు ,షేక్ గౌస్ భాష తదితరులు అభి నందించారు.వీరు మరిన్ని అవార్డులు పొందాలనీ అకాక్షించారు.

## లేగదూడల అందాల పోటీలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 5,ప్రభాతవార్త** మండలంలోని సౌత్ ఆములూరు గ్రామంలోని పశు వైద్యశా లలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్యదూడల ఉత్పత్తి పథకం ద్వారా మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. విజేతలైన పాడి రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ హాజరై రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రంలో 60 వేల పెయ్య దూడల ఉత్పత్తికి తమ శాఖ ద్వారా కృషి జరుగుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ డీడీ నాగమణి, జేడీ కోటేశ్వరరావులు తమ తమ సందేశాలలో లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం ద్వారా రైతులకు కావాల్సిన మేలైన పెయ్య దూడలను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. ఇందుకూరుపేట ఏడీ మురళీకృష్ణ తన సందేశంలో కృత్రిమ గర్భధారణ వీర్య ణాళిక ధరలు సబ్సిడీ అదే విధంగా చాప్ కట్టర్ అందిస్తామన్నారు. పాడి రైతులు పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న సహాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందాల దూడల పోటీ దారులకు బహు మతులు పంపిణీ చేశారు. డీఎల్‌డీఏ ఈవో సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్థానిక సర్పం చ్ చెరుకూరు సరళ, మండల పరిషత్ వైస్ చైర్మన్ శ్రీనివాసులునాయుడు, పశువైద్యులు వసంతరాయులు, నరేష్, పశువైద్య సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రత్నం పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రిత్విక్ ఎన్‌క్లేవ్ డాక్టర్ కిషోర్స్ రత్నం థింక్‌నెక్ట్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చి న్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణల్లో పాఠశాకు విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలొ న్నారు. విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు విధ్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు :** డాక్టర్ కిషోర్స్ రత్నం థింక్‌నెక్ట్స్ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి, భారతర్నత అవార్డు గ్రహీత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి విద్యార్థులు , అధ్యాపకులు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చరిత్రను విద్యార్థులకు వివరించారు.

**ఎలైట్ ఒలింపియాడ్ పాఠశాలలో :** నగరంలోని స్థానిక సరస్వతి నగర్ లోని డాక్టర్ కిషోర్స్ ర్నతం ఒలింపియాడ్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషదారణలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రత్నం విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు, ప్రిన్సిపాల్ శివకుమార్, మేనేజర్ అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బివిఎన్‌ఆర్ హైస్కూల్‌లో రక్తదాన శిబిరం



కలువాయి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త మం డలకేంద్రమైన కలువాయిలో మంగళవారం గురుపూజోత్సవం పురస్కరించుకొని బివిఎన్ ఆర్ జడ్‌పిహైస్కూల్ నందు అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ జి.పెంచలపుల్లయ్య ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించా రు. ఈకార్యక్రమంలో మండలంలోని యువకులు 63 మంది 63 యూనిట్లు రక్తాన్ని ఇండి యన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారికి అందజేశారు. రక్తదానం చేయడం వల్ల గుండెజబ్బు లు,క్యా న్సర్లు శరీరంలో కొవ్వు పెరగడం వంటివా టికి దూరంగా ఉంటారని ఆరోగ్యంగా ఉంటారని పెంచలపుల్లయ్య తెలిపారు.ఈకార్యక్రమంలో శివసాయి కళా శాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉపాధ్యాయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్బాస్‌అలీ,సిహెచ్ మల్లికార్జునరెడ్డి,డి బార్గవ్,ఎం చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు సిహెచ్‌సి ఆరోగ్య సిబ్బందికి హెచ్చరికలు

**పొదలకూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** పొదలకూరు సిహెచ్‌సికి ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యధికారి ఆఖస్మికంగా తనీఖి చేశారు.అధికారుల నిర్లక్ష్యం,సిబ్బంది పనితీరులో అలక్ష్యంతో ఇటీవల మీడియాకి,పేపర్లలతో వచ్చిన వివిధ ఆరోపణల నేపధ్యంలో జిల్లా వైద్యాధికారి ఆఖస్మికంగా తనీఖి చేశారు.ఈ సందర ్భంగా ఆయన వైద్యధికారులకు సిబ్బందికిపలుసూచనలు హెచ్చరికలు జారి చేశారు.వైద్యాధికారుల నిర్లక్ష్యం రోగుల పట్ల ఆరోగ్యసిబ్బంది నిర్లక్ష్యవైఖరి గురించి ప్రధానంగా ప్రస్తావిస్తు మల్లిమల్లి ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే అధికారి అయినా సిబ్బంది అయినా ఉపేక్షించేది లేదంటు కఠినంగా హెచ్చరికలు జారి చేశారు.అధికారి రాకను సైతం సామాజిక ఆరోగ్యకేంద్రం అధికారి గోప్యంగా ఉంచారు.ఇందుకు ప్రధానకారణం ఇటీవల పొదలకూరు సిహెచ్‌సిలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యంతో రోగులు చేసిన ఆరోపణలే కారణమని ఈమేరకు స్దానిక ప్రజాప్రతినిధులు సైతం ఇటీవల జోక్యం చేసుకొని ఆరోగ్యకేంద్రంలో జరుగుతున్న పరిణామాలపై పూర్తి స్దాయిలో అధ్యాయనం చేసి తప్పు జరిగిందని మళ్లి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని సమావేశంలో పేర్కున్నారు. ఇది ఇలా వుంటే ఇప్పటికి సామాజికి ఆరోగ్యకేంద్రంలో సిబ్బందికి సహచర సిబ్బందికి మద్య ఆరోపణలు,ప్రతా ్యరోపణలతో నిత్యం ఘర్షణలు ,వాగ్వివాదాలు చోటు చేసుకుంటున్నాయి,ఈ విషయం కాస్తా జిల్లా వైద్యాధికారులకు తెలియడంతో జిల్లా వైద్యాధికారి ఆఖస్మికంగా తనీఖి చేయడానికి కారణమని ఈతనీకిని సిబ్బంది వైద్యాధికారుల సమావేశాన్ని గోప్యంగా ఉంచడానికి ప్రధాన కారణమని సమాచారం. జిల్లా అధికారి జరిగిన ఘటనలో అందులో పేర్కున్న విషయాల గురించి ప్రస్తావిస్తు విధులకు ఆటంకం కలిగించిన ,రోగలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించినా అధికారుల ఆదేశాలు భేఖాతరు చేసిన చర్యలు కఠినంగా ఉంటాయని ఉన్నతాధికారుల ఆదేశానుసారం చివరి హెచ్చరిక జారిచేస్తున్నానని ఈఘటనకు కారణమైన సిబ్బందికి కఠినంగా హెచ్చరికలు జారిచేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## విశ్వసాయిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాతవార్త -విద్య** నగరంలోని స్థానిక మాగుంటలే అవుట్ విశ్వసాయి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. గురువు పవబ్రహ్మ స్వరూపమని భారతీయుల విశ్వసమన్నారు.భారత ఉపరాష్ట్రపతి, తొలి భారతరత్న అవార్డు గ్రహీత సర్వేపల్లి రాధాకృష్ణ 1888లొ తిరుత్తణిలో జర్మించారన్నారు. 1962నుండి కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతి రోజున ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన ్న గాంధాందకారాన్ని పోగొట్టి వారిలో జ్ఞానాన్ని నింపే వారే అసలైన గురువు అని తెలిపారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపతానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈకార్యక్రమంలో వైస్.చైర్మన్ కృష్ణమోహన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 5,ప్రభా తవార్త** మండలంలోని సౌత్ ఆములూరు ప్రాధమికోన్నత పాఠశాల లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. పై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పశుగణా భి వృద్ధి చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యా దవ్ పాల్గొని భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిం చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రద మైం దని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు అంతా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి వల్లే ఉందని, పిల్లల భవితకు బంగారు బాటలు వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసనాయుడు, సౌత్ ఆములూరు సర్పంచ్ సరళకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ భాషా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముందస్తు కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులచే నిర్వహించబడిన వేషధారణలు ఎంతో చక్కగా అలరించాయి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.వసంతలక్ష్మీ, కే.విద్యుల్లత, బి.కృష్ణవేణి, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ గిరిజకుమారి, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన జడ్పీ సిఇఒ



**అనుమసముద్రంపేట,సెప్టెంబర్5,ప్రభాతవార్త:** మండలంలోని పలు సచివాలయాలను మంగళవారం జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జడ్పీ సిఇఒ ఆర్.చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఏఎస్‌పేట, అనుమసముద్రం సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు.అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. సచివాలయ సిబ్బంది నిర్ధిష్ట సమయంలో కార్యాలయాలకు హాజరై ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. విధినిర్వహణలో అలసత్వం చూపితే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమసముద్రం సచివాలయానికి సమస్యలపై వచ్చిన అర్జీదారులతో సిఇఒ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు బిజెపిపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి చేయాలి



**నెల్లూరు టౌన్,సెప్టెంబర్5,ప్రభాతవార్త** ప్రస్తుత జరగబోయే అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఈ మేరకు బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి పెంచాలని ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ సూచనల మేరకు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగనున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డిని ఎంఎస్‌పి ఎమ్మార్పీఎస్ నాయకులు సంయుక్తంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇంచార్జ్ సూరిపాకవాసుదేవరావు మాది,నూతన నెల్లూరు జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గోసాల సుధాకర్ మాదిగ,కన్వీనర్ పందిటి అంబేద్కర్,ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ కోలగట్ల రమేష్ మాదిగ,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణామాదిగ,ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ,కోలగట్ల ముని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గురువు అక్షరజ్ఞానంతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు



**వింజమూరు,సెప్టెంబర్5,ప్రభాతవార్త:**గురువు అక్షరజ్ఞానంతో విద్యార్థి జీవితంలో వెలుగులిస్తాయని వింజమూరు తాజా,మాజీ జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, తిప్పిరెడ్డి నారపరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యం లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గణపం బాలకృష్ణారెడ్డి, తిప్పిరెడ్డినారపరెడ్డి, సర్పంచ్ సృజనలు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సమాజానికి అసమానమైన సేవలందించారని కొనియాడారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొం దించడంతోపాటు సంబంధిత లక్ష్యం పట్ల స్పష్టమైన అవగాహన కల్పించి వారిని కార్యసాధకులుగా తీర్చిది ద్దంలో గురువుల పాత్ర ఎంతో విలువైందన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్న సూక్తి తల్లిదండ్రుల తర్వాత గురువుకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతమైన విద్యతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గురువులు తమ అక్షరజ్ఞానంతో విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఎందరెందరినో ఉన్నతస్థాయి చేర్చి తానుమాత్రం అదే స్థానంలో ఉంటూ ఉపాధ్యాయుడు ప్రతి ఒక్కరి జీవితంలో స్థానం ఏర్ప రచుకుం టారన్నారు. ఈసందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 16మందిని శాలు వాలు, పూలమాలలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ రాజేష్‌బాబు, ఎంఇఒ2 మధుసూ ధన్‌రెడ్డి, కొండాపురం ఎంఇఒ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.